
శిక్ష - కథ - ప్రభ

# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**



## మాకూ స్వేచ్ఛకావాలి

ఎస్.ఎస్.ప్రభ

''నెమ్మదిగా...నెమ్మదిగా దిగు. ఊ...నా చేయి గట్టిగా పట్టుకో. అసలే చీకటిగా వుంది పడిపోగలవు'' ఆసరాగా తన చేయి అందించాడు రామారావు శాంతికి.

''ఫరవాలేదు. అసలే మీ చేతిలో బరువు వుంది. మీరు జాగ్రత్తగా నడవండి. మీ వెనుకే నెమ్మదిగా వస్తాను'' రామారావును అనుసరించింది శాంతి.

రాత్రి ఒంటిగంట అయ్యింది. ముందుగా అనుకున్నట్టుగానే ఇద్దరూ పెరటి దోవ నుండి బయటపడ్డారు.

''హమ్మయ్య! గండం గడిచినట్టే. కొంచెం ముందుకు నడిస్తే ఆటో వుంటుంది. నడవగలవా శాంతీ?''

''మీది మరీ విడ్డూరమండీ. ఈ కొంచెం దూరం నడవలేనా? పదండి'' అంటూ చురుగ్గా రామారావు వెంట నడిచింది.

ముందే ఏర్పాటుచేసి పెట్టుకున్న ఆటోలో స్టేషన్‌కు చేరారు. ట్రైన్‌లో కూర్చుని తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు రామారావు, శాంతి.

''మనం ఇట్లా చేయడం తప్పు కాదు కదా'' కళ్లల్లో నీరూరుతుండగా బేలగా అంది శాంతి.

''అదిగో ఆ విషయం నీకు ముందుగానే చెప్పాను. మళ్లీ కళ్లల్లో నీళ్ళు. మనం అన్నిటికీ తెగించి వస్తున్నాం. నీకు నేనూ, నాకు నీవూ వున్నాం. నీకు కష్టంగా వుంటే చెప్పు. వెనక్కు వెళ్లిపోదాం'' రామారావు మాటల్లో సన్నగా విసుగు.

''ఛ...అదేం కాదు. దాదాపుగా నాలుగునెలల నుండి ఆలోచించే ఈ ప్లాను వేసుకున్నాం కదా'' కంగారుగా కళ్ళు తుడుచుకుని ''అన్నీ జాగ్రత్తగా పెట్టారుకదా'' తిరిగి అడిగింది.

''ఆ...అన్నీ జాగ్రత్తగా సర్దాను. ఒక వారంరోజుల్లో అన్నిరకాలుగానూ సర్దుకుని మనం కోరుకున్న కొత్త జీవితం ప్రారంభించవచ్చు'' రామారావు మాటల్లో ఆత్మ విశ్వాసం తొంగి చూసింది.

''నాకు చాలా తృప్తిగా వుంది. మీకు దూరంగా నేనూ ఉండలేకపోతున్నాను'' రామారావు చెయ్యి గట్టిగా పట్టుకుంది శాంతి.

''అవును శాంతీ. ఈమధ్య మరీనూ. నీతో ఒక్క అర గంట ఫ్రీగా మాట్లాడడానికి కూడా కుదరడంలేదు'' శాంతి చేతిమీద ఆర్తిగా తన చెయ్యి వేశాడు.

''ఒకవేళ వాళ్ళకు మన జాడ తెలిస్తే?'' శాంతి కళ్లల్లో భయం.

''ఏముంది? తెలిస్తే తెల్సింది. మనం కూడా మొండిగా ఉండాలి. మేము రాము. మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి అందాం. ఈ విషయంలో నువ్వు కొంచెం మొండిగా వుండాలి శాంతీ!''

''ఆ...అట్లాగే వుంటానులెండి. ఇప్పుడు మనం వెళ్తున్న ఊరు బాగుందా? మనం కోరుకున్న ప్రశాంతత



## తాళాలు

భార్యాభర్తలు నిద్రపోతున్నప్పుడు అర్ధరాత్రి దొంగ ప్రవేశించి భర్తని లేపి తాళాలు అడిగాడు.

''ఏం బాబూ, నువ్వీ వృత్తికి కొత్తా ఏమిటి?'' అన్నాడు.

''అవును. ఎలా కనిపెట్టారు.'' అన్నాడు దొంగ.

''లేకపోతే బీరువా తాళాలు ఎవరి దగ్గరుంటాయో కూడా తెలీకుండా నన్ను లేపుతుంటేనూ.''

- చందూవంశీ (ప్రొద్దుటూరు)

## హాబీ

''ఆ నగల షాపులో అన్ని రకాల నగలను ఎందుకు దొంగతనం చేశావ్?'' అడిగాడు జడ్జి.

''నగలు కలెక్షన్ నా హాబీ యువరానర్!'' తాపీగా బదులిచ్చింది గీత.

- శ్రీనివాస్ వల్లాల (విఠలాపురం)

## సాక్షి

''నువ్వా హత్య చేయలేదని అంత ఖచ్చితంగా ఎలా చెప్పగల్గుతున్నావ్?'' ప్రశ్నించాడు లాయర్.

''నేనా హత్య చేస్తుండగా చూసిన సాక్షులెవరూ లేరు కాబట్టి...'' బదులిచ్చాడు ముద్దాయి తెలివిగా.

- పి.వి.సుజాతారాయుడు (జె.జె.నగర్)

## అంట్లు తోమడానికి

మాష్టారు: శీను మాయింటికెళ్ళినావురా?

శీను: వెళ్ళి వస్తున్నాను మాష్టారు.

మాష్టారు: పంతులమ్మ ఏమి చెప్పిందిరా?

శీను: సాయంత్రం మిమ్మల్ని త్వరగా రమ్మన్నది మాష్టారు.

మాష్టారు: ఎందుకు?

శీను: అంట్లు తోమడానికి.

- పోచం బాలాజీ (మెట్పూర్)

దక్కుతుందా?'' శాంతి మాటల్లో ఆదుర్దా.

''చాలా బాగుంది. ఇల్లు, పరిసరాలు ప్రశాంతంగా ఉన్నాయి. ఇల్లు చిన్నదేగానీ ఇంటి చుట్టూ ఆవరణ చాలా పెద్దది. చుట్టూ నీకు కావాల్సినన్ని కూరలు పండించుకోవచ్చు. పూల మొక్కలు పెంచవచ్చు. పూలమొక్కలు కొన్ని వున్నాయి. ముందు వాకిలి చాలా పెద్దది. నీకు ఇష్టమైన ముగ్గులు ఓపిక వున్నంతవరకూ వేసుకోవచ్చు'' శాంతిని ఊరించాడు.

''సరే...సరే ఇంక చాలు. పడుకోండి. పదిహేను రోజులుగా రెస్టే లేదు. బ్యాంక్ పనీ, ఆ పనీ ఈ పనీ అంటూ ఒకటే తిరుగుడు అయిపోయింది. నలిగిపోయారు'' శాంతి గొంతునిండా ఆత్మీయత.


''ఆ...నీకు మాత్రం రెస్ట్ వుందేమిటి? వాళ్ళు ఎక్కడ అవస్థ పడతారో అని సంవత్సరానికి సరిపడా వడియాలు, పచ్చళ్ళు అంటూ ఒకటే తాపత్రయపడ్డావుకదా'' బెర్త్ మీద నడుం వాలుస్తూ అన్నాడు రామారావు.

అరవై అయిదు సంవత్సరాల రామారావుకీ, ఏభై ఎనిమిది సంవత్సరాల శాంతమ్మకీ లేచిపోయే దుస్థితి ఎందుకు వచ్చిందా అని మనం అనుకోవచ్చు.

ప్రస్తుత జనరేషన్ స్వార్థం ఆ వృద్ధ దంపతుల ఈ పరిస్థితికి కారణం. రామారావు ఒక ప్రభుత్వ కార్యాలయంలో హెడ్‌క్లర్క్‌గా రిటైర్ అయ్యారు.

రామారావుకి పల్లెటూరిలో చిన్న ఇల్లు, కొద్దిపాటి పొలం ఉండేవి. ఇద్దరబ్బాయిలకు చదువులు పూర్తయి ఉద్యోగాలు వచ్చి, పెళ్ళిళ్ళయి జీవితాల్లో సెటిల్ అయ్యారు. ఉన్న ఒక్క అమ్మాయినీ తమ తాహతుకు తగ్గ సంబంధం చేసారు. అమ్మాయి సంసారం సజావుగా సాగుతుంది. పెద్దబ్బాయి బ్యాంకులో ఉద్యోగం. చిన్నబ్బాయికి ఒక ప్రయివేటు కంపెనీలో ట్రాన్స్‌ఫర్‌లేని ఉద్యోగం.

రామారావు ఒక్కడే సంతానం అవడంవల్ల తల్లిదండ్రులను పల్లెలో వుంచకుండా తనతోనే వుంచుకున్నారు. శాంతి రామారావుకు తగ్గ భార్యగా ఆయనకు అన్ని విషయాల్లోనూ చేదోడువాదోడుగా వుండేది. అర్థాంగి అంటే ఇట్లా వుండాలి అనేటట్టుగా నడుచుకునేది. ఆయనకు వచ్చే జీతంతో ఇరుకు ఇళ్లల్లో గుట్టుగా కాలక్షేపం చేసేవారు. ఒక సంవత్సరం తేడాలో రామారావు తల్లీదండ్రీ స్వర్గానికి చేరారు. అప్పటికి రామారావుకు ముగ్గురు పిల్లలు పుట్టారు. ట్రాన్స్‌ఫర్, చదువులు, పెళ్లిళ్ళు అన్నీ ఇరుకు ఇళ్ళల్లో సర్దుకోవడంతోనే కాలక్షేపం అయిపోయింది. రిటైర్‌మెంట్ తరువాత పిల్లల బాధ్యతలు తీరిపోయాయి కదా ప్రశాంతంగా పల్లెలో కాలక్షేపం చెయ్యాలనుకున్నారు. కొడుకులిద్దరూ చెరోవైపూ కూర్చుని తండ్రికి నచ్చచెప్పారు.




''నాన్నగారూ! మీరూ, అమ్మా పల్లెలో ఉంటారు. అక్కడ మీకేదైనా అయితే వైద్య సదుపాయం లేదు. అదే ఇల్లు సిటీలో వుంటే అద్దె కలిసి వస్తుంది. మనం అందరం కలిసి వున్నట్లు వుంటుంది.''

ఒకప్రక్క భార్యతో కలసి ప్రశాంతమైన జీవితం గడపాలని వున్నా కొడుకుల మాట తీసెయ్యలేక ఇల్లు, పొలం అమ్మి సిటీలో రెండు పోర్షన్ల ఇల్లు కొన్నారు.

పెద్ద కోడలు గృహిణిగానే వుండడంవల్ల వాళ్ళకు రామారావు, శాంతిల అవసరం అంతగా వుండేదికాదు. పెద్దకొడుకు ఎక్కడవుంటే అక్కడకు వెళ్ళినా చుట్టం చూపుగా నాలుగురోజులు ఉండి రావడం. ఆ నాలుగురోజులే చిన్న కోడలకు అత్తగారులేని లోటు, పని చేసుకుని ఆఫీసుకు వెళ్లడం కష్టం అయ్యేది. అందువల్ల చిన్నకొడుకు ఇంట్లోనే అంటే తమ స్వంత ఇంట్లోనే కాలక్షేపం చేసేవారు.

కూతురు రెండు కాన్పులూ చేసి సారెలతో అత్తవారింటికి పంపించారు. చిన్నకొడుకు ప్రేమ వివాహం అవడంవల్ల కోడలు అరుణను పుట్టింటివాళ్ళు పట్టించుకోలేదు. అందువల్ల అరుణ రెండు కాన్పులూ కూడా శాంతి చేతులమీదే అయ్యాయి. చిన్నపిల్లల్ని పెంచడం, ఇంట్లో పనులూ శాంతికి క్షణం రెస్ట్ వుండేదికాదు. శాంతిని ఆ పరిస్థితిలో చూసి జాలిపడడంతప్ప ఏమీ చేయలేకపోయేవారు రామారావు.

అదే విధమైన జీవన పోరాటంలో దగ్గరగా పది సంవత్సరాలు గడిచిపోయాయి. అట్లా అవిశ్రాంతి జీవితానికి అలవాటు పడి నెట్టుకు వస్తున్న టైంలో పెద్దకొడుకుకు ప్రమోషన్ మీద ట్రాన్స్‌ఫర్ అయి వచ్చాడు. అప్పటి నుండే మొదలయ్యాయి రామారావు దంపతుల పాట్లు. పెద్దకోడలు రమ చాలా తెలివైంది. మనీ మైండెడ్. అందువల్ల బ్యాంక్ వాళ్ళు ఇచ్చే అద్దె పిల్లల పేరు మీద వేసుకోవచ్చు. మన స్వంత ఇంట్లోనే కాలక్షేపం చేద్దాం అని ఒక పిసినారి సలహాను భర్త ముందు వుంచింది. స్వతహాగా ఆలోచించే హక్కును కోల్పోయిన రమ భర్త భాస్కర్ అందుకు అన్ని విషయాల్లో మాదిరిగానే తలూపాడు. అదిగో అప్పటినుండి మొదలయ్యాయి రామారావు దంపతులు సర్దుకుపోవడంలో కష్టనష్టాలు.

రామారావు కొన్న ఇల్లు చిన్నదయినా పొందికగా ఉండేది. రెండు పోర్షన్లకు ఎటాచ్‌డ్ బాత్రూమ్స్‌తో గదులు చిన్నవి అయినా చిన్నకొడుకు కోడలు ఒకవైపు వుంటే రెండోవైపు వీధివైపు గది బాచిలర్స్‌కి ఇచ్చి వెనుక రెండు గదులూ వీళ్ళు వాడుకునేవారు. భాస్కర్ కుటుంబం వచ్చాక బాచిలర్స్‌ను ఖాళీ చేయించి ఆ పోర్షన్‌లో భాస్కర్ ఫామిలీ ఉండేటట్లు ఏర్పాట్లు చేసారు. సామాను చాలా ఎక్కువగా వుండడంవల్ల, భాస్కర్ పిల్లలు పెద్దవాళ్ళు అవడంవల్ల అన్నీ విధాలుగానూ ఇబ్బందిగా ఉండేది.

ఏమాటకామాట చెప్పాలి. పెద్దకోడలు రమ పని చక్కగా చేసేది. అందువల్ల కొంత పని భారం శాంతికి తగ్గిందనే చెప్పాలి. కానీ ఫ్రీగా ఉండేదికాదు. ఇంత క్రితం ఎవరికి ఇష్టం అయినవి వాళ్ళకు ఓపిగ్గా చేసేది శాంతి. ముఖ్యంగా రామారావు విషయంలో బాగా కేర్‌గా వుండేది. రమ పొదుపువల్ల అట్లా చెయ్యడం వీలుపడక రామారావుకి భోజనంలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. భోజనం సంగతి పక్కనపెడితే ఇల్లు రణగొణ

ధ్వనిలా ఉండేది. రెండువైపుల ముందు గదుల్లోనూ టీవీలు, పిల్లలు ఇష్టం వచ్చినట్టు ఛానళ్ళు మారుస్తూ పెద్ద సౌండ్‌తో పెట్టేవారు. రామారావుకి, శాంతికీ ప్రశాంతత కావాలనుకున్నప్పుడు దగ్గరలో ఉన్న గుడికి వెళ్లి కొంచెంసేపు కబుర్లు చెప్పుకునేవారు. అట్లా కబుర్లు చెప్పుకునే టైంలో ఒకరోజు రామారావు, శాంతి దగ్గర ఒక ప్రతిపాదన తెచ్చాడు.

''శాంతీ! నాకు ఈ ఇంట్లో ప్రశాంతంగా వుండడం లేదు. నీకూ అట్లాగే వుందని అర్థం అవుతోంది. మనం ఇద్దరం ఎక్కడున్నా చిన్న పోర్షన్ అద్దెకు తీసుకుని విడిగా ఉందాం.''

భర్త మాటకు ''సరే'' అంది శాంతి.

అదే విషయాన్ని ఆ రాత్రి కొడుకులతో చెప్పాడు.

అంతే! ఏదో ప్రళయం వచ్చినంత హడావుడి చేసారు వాళ్ళు.

''నాన్నగారూ! మీరు అనవసరంగా మమ్మల్ని చెడ్డవాళ్ళను చేస్తున్నారు. ఇక్కడ మీకు ఏం తక్కువయింది? మనుమలతో ఆడుకుంటూ కృష్ణా రామా అంటూ కాలక్షేపం చెయ్యవచ్చుకదా. అయినా మీకు ఈ వయసులో ఇంకా ఫ్రీ ఏమిటి?'' కొడుకులిద్దరూ చెరోవైపు వాయించి రామారావు ఆలోచనలకు తాత్కాలికంగా వాయిదా వేసారు.

స్వతహాగా సున్నిత మనస్కురాలు, మితభాషి అయిన శాంతికి కోడళ్ళు చాటుగా తమ గురించి చెప్పుకుని వెనకాల గుంభనంగా నవ్వుకోవడం అవమానంగా అన్పించింది. ఒకరోజు అరుణ అంటోంది రమతో.

''చూడు రమా! వీళ్లకు ఈ వయసులో ఏకాంతం కావాలిట. ఎక్కడున్నా ఉందా ఇలాంటి విడ్డూరం?'' శాంతి కోడళ్ళు అట్లా హేళనగా మాట్లాడడం విని అనుకుంది ''తను కోరుకున్నది ఏకాంతం కాదు, ప్రశాంతత' అని వాళ్ళకు అర్థమయ్యేలా చెప్పాలని. మళ్ళీ ఏం మాట్లాడితే ఏం అర్థాలు తీసి ఎగతాళి చేస్తారో అని మిన్నకుండిపోయింది.

రామారావు కొడుకులతో వేరుగా వెళ్తాం అనే విషయం చెప్పిన తరువాత ఇంట్లో రామారావు శాంతిలమీద అందరికీ కొంచెం గౌరవం తగ్గి ప్రతి విషయాన్నీ రాద్ధాంతం చేయడం మొదలుపెట్టారు.

ఒకరోజు గుళ్ళో కూర్చుని కబుర్లు చెప్పుకునే టైంలో సడెన్‌గా ''మనం లేచి పోదాం శాంతీ'' అన్నారు.

''ఛ...ఈ వయసులో అవేం మాటలండీ. వినడానికి అస్సలు బాగోలేదు. అయినా ఇట్లా వెళ్లిపోవడం మన పిల్లలకు అవమానం కదా!'' కంగారుగా అంది శాంతి.

''అవును. మన పిల్లలకు అవమానమే. నాకూ వచ్చింది ఈ ఆలోచన. కానీ శాంతీ! ఈ వయసులో నా పిల్లల అవమానంకన్నా నా భార్య అవమానం నాకు ముఖ్యం. నిన్ను కోడళ్ళు సూటిపోటి మాటలతో అవమానపర్చడం నువ్వు చెప్పకపోయినా నాకు తెల్సు. అవన్నీ నువ్వు భరించడం లేదా? మనం ఎవరికి చెయ్యవలసిన న్యాయం వాళ్ళకు చేసాం. మన గురించి, మన ప్రశాంతత గురించి వాళ్ళు ఏమీ ఆలోచించడం లేదు. అట్లాంటప్పుడు మనం మన స్వార్థం చూసుకుందాం. ఆలోచించు శాంతీ'' భర్త నిర్ణయం తిరుగులేనిదిగా అన్పించింది శాంతికి.

''మరి మనిద్దరిలో ఎవరికి ఏదయినా మనం మళ్లీ వాళ్ళ పంచన పడి లోకువ అవుతామేమో?'' సందేహంగా అంది.

''ఎవరం వాళ్ళ పంచన పడవద్దు. మనిద్దరిలో ఎవరికి చివరి దశ అని అనుమానం వచ్చినా ఇద్దరం ఒకేసారి పోదాం.''

''సరే. మీరు అంత ఖచ్చితంగా చెబుతుంటే నేను మాత్రం ఏమంటాను? నాకూ చాలా అలసటగా వుంది. అట్లాగే వెళ్దాం.''

''శాంతీ! ఈ విషయం గురించి ఎక్కువ ఆలోచించి మనసు పాడు చేసుకోవద్దు. ఎవరో ఏదో అంటారని మన ప్రశాంతత పోగొట్టుకోకూడదు. మన చివరి జీవితం మన ఇష్టం. ఇదివరకైతే మనుమలతో కాలక్షేపం అనేవారు. మన మనమలకు అడిగిన దానికి సమాధానం చెప్పడం కూడా విసుగే. నేను ఈ రోజు నుండి అదే పని మీద వుంటాను.''

నాలుగునెలల క్రితం గుళ్ళో కూర్చుని తీసుకున్న నిర్ణయం ఫలితమే ఈ లేచిపోవడానికి కారణం.

వెతికి వెతికి మారుమూల ఒక ప్రశాంతమైన పల్లెటూరు ఎన్నుకుని ఇల్లు కూడా చూసి పెన్షన్ ట్రాన్స్‌ఫర్, బాంక్ పాస్ బుక్ ట్రాన్స్‌ఫర్ అన్నీ సరిగ్గా చేసుకుని రిజర్వేషన్ చేయించిన తరువాత భార్యతో చెప్పి ప్రయాణం చేయించారు.

తమ బట్టలు తప్ప ఏమీ లేకుండా ఇంటి నుండి బయట పడ్డారు రామారావు దంపతులు.

తరువాతరోజు కొత్త సంసారంలా సింపుల్‌గా చిన్న చిన్నవి కొని పాలు పొంగించారు.

చిన్న బ్లాక్ అండ్ వైట్ టీవీ కొని ఫిక్స్ చేసిన తరువాత అన్నాడు భార్యతో ''శాంతీ! ఇదిగో ఈ బుల్లి టీవీ ఇంక నీది. నీకు ఇష్టమైన భక్తిగీతాలు, సీరియల్స్ చూడవచ్చు.''


''నిజమే. ఎప్పుడన్నా టీవీ ముందు కూర్చుంటే మనమలు రిమోట్ చేత్తో పట్టుకుని అర్థంకాని భాషలో ఛానళ్ళను టకటక మారుస్తూ ఉండేవాళ్ళు. వాళ్ళా స్థిరంగా ఒక్కటీ చూసేదిలేదు. ఏం పిల్లలో'' మనమలను తల్చుకుంది శాంతి.

పల్లెటూరు అవడంవల్ల ఒకరి గురించి ఒకళ్ళు ఎక్కువ పట్టించుకుంటారని ముందే రామారావు చుట్టుప్రక్కలవాళ్లకు చెప్పారు.

''మేము మా చివరి జీవితం ప్రశాంతంగా గడపడానికి మీ ఊరు నచ్చి వచ్చాము. ఇంతకన్నా మా వివరాలు ఏమీలేవు'' వేరే ఆరాలు తీసే అవకాశం ఊరివాళ్ళకు ఇవ్వలేదు.

★

## హైటెక్ ప్రచారం



సర్వం కంప్యూటర్ మయం అయిపోయిన రోజులివి. ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను ఈ లోపం నుంచి విముక్తులను చేసేందుకు అమెరికాకు చెందిన ఒక విద్యాసంస్థ నడుం బిగించింది. పిల్లలు ఎదుర్కొనే ఈ సమస్య, పరిష్కారాలను కంప్యూటర్ ప్రోగ్రామ్ ద్వారా ప్రపంచానికి తెలియజేసేందుకు అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం సాఫ్ట్‌వేర్ నిపుణులను నియమించారట. ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు ఈ ప్రసారం గురించి తెలియజేస్తున్నారట. హైటెక్ ప్రచారమంటే ఇదేనేమో!

- రాజు

## మానవహక్కుల ఉల్లంఘనలో ఉత్తరప్రదేశ్ మేటి

ఎక్కువమంది శాసనసభ్యులున్న రాష్ట్రంగా పేరు పొందిన ఉత్తరప్రదేశ్‌లో అవాంఛనీయ కార్యకలాపాలు ఎక్కువగా సాగుతున్నాయట. మానవహక్కులను కాలరాయడంలో ఈ రాష్ట్రానికి చెప్పుకోదగ్గ (అప)కీర్తి వుందని మానవహక్కుల కమీషన్ ఛైర్మన్ జస్టిస్ జె.ఎస్.వర్మ చెబుతున్నారు. ఆ తర్వాత స్థానం బీహార్‌ది. ప్రజలలో హక్కులపట్ల అవగాహన పెరగడంతో వీటిపై ఇటీవల కాలంలో ఫిర్యాదులు హెచ్చుతున్నాయని వర్మ విశ్లేషిస్తున్నారు. తమకు అందిన దాదాపు 50 వేల ఫిర్యాదులలో సగానికిపైగా ఉత్తరప్రదేశ్‌కి చెందినవేనని ఆయన చెప్పారు. నెలనెలా ఫిర్యాదుల జోరు ఎక్కువవుతోందని తెలిపారు.

- పల్లవి

